RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 136 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | శనివారం 25-07-2026 | పేజీలు -6 | వెలః రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్ 9666992524

## పేపర్ లీక్ చేస్తే 10ఏళ్ల జైలు, రూ. 10కోట్ల జరిమానా

2లో



- పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం
- జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- నీట్-యుజి వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు
- లీకులకు చెక్ పెట్టే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## భారత్‌పై 10 శాతం అదనపు సుంకాలు..



- విధించిన ట్రంప్ సర్కారు
- ట్రంప్ ఆదేశాలతో శుక్రవారం నుంచే అమల్లోకి కొత్త టారిఫ్‌లు
- యూఎస్ ట్రేడ్ యాక్ట్-1974 సెక్షన్ 301 కింద చర్యలు
- యూఎస్‌టీఆర్ అధికారిక ప్రకటనతో స్పష్టమైన నిర్ణయం
- భారత్ ఎగుమతులపై అదనపు సుంకం ప్రభావం పడే అవకాశం
- టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, రత్నాలు, లెదర్ రంగాలకు ఎదురుదెబ్బ
- వ్యవసాయ, ఆహార ఉత్పత్తులతో పాటు ఇంజినీరింగ్ వస్తువులపైనా ప్రభావం
- అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్ కావడంతో ఆందోళనలో భారత పరిశ్రమలు

2లో

## యువతరంతో పెట్టుకోవద్దు


**ఒక్కో మెట్టెక్కి కేంద్ర ప్రభుత్వాన్ని తొక్కుతారు**

- మేకిన్ ఇండియా అడిగితే లీకిన్ ఇండియా ఇచ్చిన బీజేపీ
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే
- అవసరమైతే ఢిల్లీకి వెళ్లి విద్యార్థులకు అండగా ఉంటాం
- మోడీని ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డికి ఎందుకు కోపం
- బీఆర్ఎస్వీ నిరసనలో కేటీఆర్

హైదరాబాద్

'ప్రధాని మోడీ యువతరంతో పెట్టుకున్నారు. జాగ్రత్త పడాలి. స్వరం మారుతున్నది, నవతరం మారుతున్నది అని కేంద్రం తెలుసుకోవాలి. శ్రీలంకలో ఈ యువతరం ఉరికించి ప్రభుత్వాలను పాతరేసింది. అలాంటి యువతరంతో పెట్టుకోవద్దు. హక్కుల కోసం పోరాడుతున్న యువతరాన్ని తీవ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్తానీలు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే విద్యార్థుల వద్దకు వెళ్లి అనేకసార్లు చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాల్సి ఉండే. ఈ యువతరం ఈ జనరేషన్ సీబీఐ, ఈడీ, ఐటీలకు భయపడేది కాదు. కేంద్రంపై పొట్టు పొట్టు కోపంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని మెట్టు మెట్టు ఎక్కి తొక్కుతారు. ఈ విషయాన్ని మోడీ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.

-మిగతా 2 లో








## 1100 రోజులుగా జైల్లోనే ఇమ్రాన్ ఖాన్..

- సాయం చేయాలని ప్రపంచానికి ఇమ్రాన్ తనయుడు వినతి
- తండ్రి ఆరోగ్యం క్షీణించిందంటూ ప్రపంచానికి కాసిం ఖాన్ విజ్ఞప్తి
- అత్యవసర వైద్య చికిత్స లేకపోతే చూపు కోల్పోయే ప్రమాదమని ఆందోళన
- గత మార్చి నుంచి తండ్రిని కలిసే అవకాశం లేదన్న ఇమ్రాన్ కుమారులు
- విడుదల, న్యాయ సహాయం కోరినా స్పందించని పాక్ ప్రభుత్వం

హైదరాబాద్

పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టై 1100 రోజులు పూర్తైంది. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆయన తనయుడు కాసిం ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. తన తండ్రి ఆరోగ్యం బాగా లేదని, ఈ విషయంలో ప్రపంచం స్పందించి, సాయం చేయాలని కాసిం ఖాన్ కోరారు. ఇమ్రాన్‌కు అత్యవసర వైద్య చికిత్స అవసరమని, లేకుంటే ఆయన కంటిచూపు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. పాకిస్తాన్ ప్రధానిగా పని చేసిన ఇమ్రాన్‌ఖాన్‌ను తాజా ప్రభుత్వం 2023, ఆగష్టు 5న అరెస్టు చేసింది.అప్పటినుంచి ఆయన రావల్పిండిలోని అడియాలా జైలులో ఖైదీగా ఉన్నారు. ఆయనను తోషాఖానా అవినీతి కేసులో ఇస్లామాబాద్ ట్రయల్ కోర్టు దోషిగా తేల్చింది. ఇతర కేసుల్లో

-మిగతా 2 లో



## కాళేశ్వరం బ్యారేజీల భవిష్యత్‌పై ఫోకస్

- కేంద్రానికి వెంటనే లేఖ రాయండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు
- జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ నుంచి స్పష్టమైన సాంకేతిక మార్గదర్శకాలు కోరాలి
- ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకే ఇప్పటి వరకు ఫ్రీ-ఫ్లో మోడ్‌లో బ్యారేజులు
- పూర్తి సాంకేతిక నివేదిక ఆధారంగానే తుది నిర్ణయం
- మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్-

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజుల భవిష్యత్ నిర్వహణపై కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమగ్ర నివేదిక పంపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ,

-మిగతా 2 లో

## దిగొచ్చిన కేంద్రం


**తటస్థ వేదికపై సీజేపీతో చర్చలకు అంగీకారం**

- కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కాక్రోచ్ ప్రతినిధులతో కేంద్రం భేటీ
- రెండు డిమాండ్లకు అంగీకారం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సమయం కోరిన మంత్రులు
- కొనసాగుతున్న ఆందోళన
- నేడు మరోసారి చర్చలు

దేశవ్యాప్త విద్యార్థి ఆందోళనల ఒత్తిడికి కేంద్రం వెనక్కి తగ్గింది. సీజేపీతో తటస్థ వేదికపై చర్చలకు అంగీకరించిన ప్రభుత్వం.. విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం డిమాండ్లను ఆమోదించింది. అయితే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకునేందుకు ఒక రోజు గడువు కోరడంతో శనివారం మరోసారి చర్చలు జరగనున్నాయి.



2లో



**పెల్లెట్ గన్లతో కాల్చారు..**

## ఇదిగో సాక్ష్యం

- ప్రభుత్వం ఇకనైనా అబద్ధాలు చెప్పడం ఆపాలి
- విద్యార్థులకు తగిలిన పెల్లెట్ గాయాలను మీడియాకు చూపించిన రాహుల్ గాంధీ
- ధర్మేంద్ర ప్రధాన్ 'క్రిమినల్ ఎడ్యుకేషన్ మినిస్టర్' అంటూ తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ:

విద్యార్థులపై కాల్పులు జరిపి, లాఠీచార్జీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను 'క్రిమినల్ ఎడ్యుకేషన్ మినిస్టర్' అంటూ ఘాటో పదజాలంతో విమర్శించారు. భారతదేశ విద్యా వ్యవస్థ కుప్పకూలడానికి కారణమైన ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని అన్నారు.జూలై 20వ తేదీ నిరసలపై భద్రతా దళాలు జరిపిన పెల్లెట్ గన్ కాల్పుల్లో గాయపడిన సా?ల్ అనే విద్యార్థిని మీడియా సమావేశంలో రాహుల్

-మిగతా 2 లో



## నీట్ అంశంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదు

- ధర్నా చౌక్‌ను ఎత్తేసింది బీఆర్ఎస్
- ఇప్పుడు అదే వేదికపై నిరసనలు చేయడం రాజకీయ నాటకం
- నీట్, పరీక్షల లీకేజీలపై బీజేపీ--బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్-

నీట్ పరీక్ష లీకేజీ అంశంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ధర్నా చౌక్‌ను ఎత్తేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు అదే ధర్నా చౌక్‌లో నిరసనలు చేపట్టడం రాజకీయ అవకాశవాదమని అన్నారు.ముందుగా కేటీఆర్ ధర్నా చౌక్‌లో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వృద్ధాప్యంలోనూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతుంటే, ప్రతిపక్ష నేత కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు.

-మిగతా 2 లో

## జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు

**ఓఆర్ఆర్ లోపల నిరుపయోగ ప్రభుత్వ స్థలాల గుర్తింపుపై దృష్టి**

- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాల వినియోగానికి మార్గదర్శకాలు
- ఉపాధికి ఆటంకం లేకుండా పనిస్థలాలకు చేరువలోనే ఇళ్ల నిర్మాణం
- 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఫ్లాట్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సబ్సిడీ.. భూమి ఖర్చు ప్రభుత్వానిదే
- తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్ల నిర్మాణానికి ప్రణాళిక
- ప్రభుత్వ స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

హైదరాబాద్ -


క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. ఈ అంశంపై శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వివిధ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న స్థలాలు గుర్తించాలని అధికారులకు ఆయన సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి గుర్తించిన నిరుపయోగ స్థలాలను తీసుకుని, వేరేచోట ఆయా శాఖలకు స్థలాలను కేటాయించాలని ఆదేశించారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం

-మిగతా 2 లో



## ప్రధాని మోదీ భయపడ్డారు..

- నటుడు ప్రకాష్ రాజ్ ఎద్దేవా
- డర్ గయా.. భయపడ్డారు' అంటూ ఎక్స్‌లో వ్యాఖ్య
- మోదీ వీడియో సందేశంపై ప్రకాష్‌రాజ్ ఎద్దేవా
- నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రధాని వీడియో విడుదల
- ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు.. కఠిన చట్టం తీసుకొస్తామని మోదీ హామీ
- యువతకు ధన్యవాదాలు తెలిపిన ప్రకాష్‌రాజ్
- ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో చర్చ
- మోదీ వీడియో, ప్రకాష్‌రాజ్ పోస్టుతో రాజకీయ దుమారం



2లో

# నీట్ అంశంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదు



(మొదటి తరువాయి)

నీట్ లీకేజీపై రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుంటే, కేటీఆర్ ఆలస్యంగా స్పందించడం రాజకీయ నాటకమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో పరీక్షల లీకేజీలు, ఉద్యోగ నియామకాలలో అవకతవకలు జరిగాయని, గ్రూప్–1 పరీక్షల నుంచి పలు నియామకాల వరకు లీకుల పర్వం కొనసాగిందని ఆరోపించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మరణాలకు కారణమైన గ్లోబరీనా సంస్థ నివేదికను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఆ సంస్థ పేరు మార్చుకుని ఇప్పటికీ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని, ఇందులో కేటీఆర్ పాత్రపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్ల నిధులు ఉన్నాయని చెబుతున్నారని, అందులో నుంచి పరీక్షల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను సున్నా సీట్లకు పరిమితం చేశారని, అయినా పార్టీ తన వైఖరిలో మార్పు తీసుకురాలేదని విమర్శించారు. విద్యార్థులు బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలకు దూరంగా ఉండాలని మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. నీట్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు

## జనావాసాల పరిధిలోనే
# ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి తరువాయి)

అభిప్రాయపడ్డారు. అలా కాకుండా పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా చూడాలన్నారు. దీని వల్ల నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా క్యూర్ ఏరియాలో పలు నియోజకవర్గాల పరిధిలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. ఒక్కో ఫ్లాట్ ను దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మించనున్నారు. దీని నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షల ఖర్చవుతుండగా ప్రభుత్వం ఇందులో 5 లక్షల రూపాయల సబ్సిడీని అందిస్తోంది. మిగిలిన రూ.6 లక్షలను లబ్ధిదారుడు తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ల్యాండ్ కాస్ట్‌ను మాత్రం పూర్తిగా ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించనుంది. ఈ క్రమంలోనే ఆయా పరిధిల్లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీలు ఎన్.శ్రీధర్, వి.శేషాద్రి, రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌజింగ్ స్పెషల్ సెక్రెటరీ వీపీ గౌతమ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## పెల్లెట్ గన్లతో కాల్చారు..
# ఇదిగో సాక్ష్యం

(మొదటి తరువాయి)

హాజరుపరిచారు. అనంతరం మాట్లాడుతూ, త్రివర్ణ పతాకం పట్టుకుని శాంతియుతంగా నిరసన తెలిపిన సాహిల్‌కు పెల్లెట్ గాయాలైనట్టు చెప్పారు. సాహిల్ తొడుక్కున్న టీషర్ట్ పైకి జరిపి అతనికి తగిలిన గాయాలను మీడియాకు చూపించారు. సాహిల్ కంటికి గాయమైందని, ఆ కంటి నుంచి అతను చూడలేకపోతున్నాడని చెప్పారు. ఇదీ మన దేశ భవిష్యత్తు. వేలాది మంది యువత పరిస్థితి ఇది. పెల్లెట్ గన్లతో కాల్పులు జరిపి లాఠీచార్జ్ చేశారు. వాళ్లు ఏం చేశారు? శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్నారని రాహుల్ తెలిపారు. పోలీసు రిక్రూట్‌మెంట్ కోసం సాహిల్ పరీక్ష రాశాడని, అయితే ప్రశ్నపత్రం లీక్ అయిందని చెప్పారు. అతని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్ముతో పరీక్ష రాశాడని వివరించారు. ప్రభుత్వం అబద్ధాలు చెప్పడం మానాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటాలు ఆడరాదని అన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, కాల్పులు, లాఠీచార్జీలతో దమనకాండకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవస్థను నడుపుతున్న ప్రధాని క్షమాపణ చెప్పాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. 'దాడులు ఆపండి.. మా విద్యార్థులను బెదిరించడం మానండి' అని రాహుల్ అన్నారు. కాగా, పార్లమెంటు నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై పెల్లెట్ గన్లు ఉపయోగించారనే ఆరోపణలను ఢిల్లీ పోలీసులు తోసిపుచ్చారు.

# ప్రధాని మోదీ భయపడ్డారు..

- -నటుడు ప్రకాష్ రాజ్ ఎద్దేవా
- -డర్ గయా.. భయపడ్డారు' అంటూ ఎక్స్‌లో వ్యాఖ్య
- -మోదీ వీడియో సందేశంపై ప్రకాష్‌రాజ్ ఎద్దేవా
- -నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రధాని వీడియో విడుదల
- -ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు.. కఠిన చట్టం తీసుకొస్తామని మోదీ హామీ
- -యువతకు ధన్యవాదాలు తెలిపిన ప్రకాష్‌రాజ్
- -ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో చర్చ
- -మోదీ వీడియో, ప్రకాష్‌రాజ్ పోస్టుతో రాజకీయ దుమారం



న్యూఢిల్లీ :
ప్రధాని మోదీపై నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. పీఎం మోదీ విడుదల చేసిన ఒక ఓ వీడియో ప్రకటనను ఉద్దేశిస్తూ, ప్రకాశ్ రాజ్.. 'ఆయన భయపడ్డారని' వ్యాఖ్యానించడంతో సోషల్ మీడియాలో వివాదం చెలరేగింది. నీట్ పేపర్ లీక్ ఉదంతంపై ప్రధాని మోదీ అర్ధరాత్రి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామని, పార్లమెంట్‌లో కఠిన చట్టం తీసుకువస్తామని ఆ వీడియోలో తెలిపారు. ఈ వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసిన ప్రకాష్ రాజ్ 'డర్ గయా(భయపడ్డారు) నేను భయాన్ని చూడగలను. నా దేశ యువకులకు ధన్యవాదాలు' అంటూ వ్యాఖ్యానించారు.

# దిగొచ్చిన కేంద్రం

- -తటస్థ వేదికపై సీజేపీతో చర్చలకు అంగీకారం
- -కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కాక్రోచ్ ప్రతినిధులతో
- -కేంద్రం భేటీ రెండు డిమాండ్లకు అంగీకారం
- -ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సమయం కోరిన మంత్రులు
- -కొనసాగుతున్న ఆందోళన
- -నేడు మరోసారి చర్చలు



న్యూఢిల్లీ
కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రారంభించిన ఆందోళనలు దేశవ్యా ప్తంగా వ్యాపించడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దేశ రాజధానిలోని జంతర్ మంతర్‌కు దాదాపు పదివేల మందికి పైగా తరలిరావడంతో చర్చలకు దిగొచ్చింది. మూడు డిమాండ్‌లను సీజేపీ నేతలు ప్రస్తావించగా.. రెండింటికి కేంద్రం అంగీకారం తెలిపింది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్‌కు ఒక రోజు సమయం కోరడంతో ఢిల్లీలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. సీజేపీ డిమాండ్ మేరకు శుక్రవారం ఒక తటస్థ వేదికపై చర్చలు జరిగాయి. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన చర్చల్లో కేంద్ర ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్, సీజేపీ ప్రతినిధులు అశుతోష్ రంగ, సౌరవ్ దాస్‌లు పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో నీట్ సహా విద్యావ్యవస్థలోని పలు కీలక అంశాలపై చర్చించారు. డిమాం డ్లను సీజేపీ లిఖితపూర్వ కంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. అయితే ఇందులో బాధిత కుటుం బాలకు పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ కు కేంద్ర మంత్రులు అంగీకారం తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకోవడానికి ఒక్కరోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో నేడు కూడా చర్చలు కొనసాగనున్నాయి.

**కేంద్ర మంత్రి రాజీనామాపై సమయం కోరిన కేంద్రం : సీజేపీ ప్రతినిధులు**

కేంద్రం మంత్రులతో చర్చల అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరభ్ దాస్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ముందు మూడు ప్రధాన డిమాండ్లు పెట్టామని తెలిపారు. విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు, మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంపై కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సంబంధించి శనివారం వరకు కేంద్రం గడువు కోరిందని సౌరభ్ దాస్ చెప్పారు. సీజేపీ నేత అశుతోష్ రంక మీడియాతో మాట్లాడుతూ.. ధర్మేంద్ర ప్రధాన్ ను ప్రభుత్వం త్వరగా విధుల నుంచి తొలగిస్తుందని అనుకుంటున్నామని తెలిపారు.

**నేడు మరోసారి చర్చలు : జేపీ నడ్డా**

చర్చల అనంతరం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిగాయని.. సీజేపీ ప్రతినిధులు మూడు ముఖ్యమైన డిమాండ్లను ఉంచారని వెల్లడించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై శనివారం మరో మారు చర్చిస్తామని వెల్లడించారు.

## పేపర్ లీక్ చేస్తే 10ఏళ్ల జైలు,
# రూ. 10కోట్ల జరిమానా

- - పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం
- - జైలు శిక్షలు, జరిమానాలు మరింత పెంపు!
- - నీట్-యుజి వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు
- - లీకులకు చెక్ పెట్టే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం



న్యూఢిల్లీ
ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతున్న వేళ వాటిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన శు క్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పేపర్ లీక్‌లను అరికట్టే దిశగా కీలక అంశాలపై చర్చించారు. ఇప్పటికే అమలుల్లో ఉన్న 2024 ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టంలో సవరణలు చేసి మరింత కఠిన నిబంధనలు తీసుకురావాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పేపర్ లీకేజీలపై కఠిన శిక్షలకు అవకాశమిచ్చే బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన మార్పులపై దృష్టి సారించింది. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలను మరింత బలోపేతం చేసి, నిందితులకు సుదీర్ఘ జైలు శిక్షలు, భారీ జరిమానాలు విధించేలా ముసాయిదా బిల్లును సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆ అంశంపై గురువారం ప్రధాని మోదీ ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని, ఇలాంటి ఘటనలను ఏ మాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. లీకులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, కేసుల విచారణను వేగంగా పూర్తి చేసే విధానాన్ని కూడా అమలు చేయనున్నట్లు తెలిపారు.
ప్రస్తుతం అమలులో ఉన్న 2024 ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టం ప్రకారం, వ్యక్తిగతంగా ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై 3 నుంచి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదే వ్యవస్థీకృతంగా జరిగే నేరాల విషయంలో 5 నుంచి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 1 కోటి వరకు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయి. అయితే, ఇటీవల చోటుచేసుకున్న పలు ప్రవేశ పరీక్షల లీక్ ఘటనల నేపథ్యంలో ఈ శిక్షలు సరిపోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో జైలు శిక్షల కాలాన్ని పెంచడం, జరిమానాల మొత్తాన్ని భారీగా పెంచడం వంటి అంశాలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పరీక్షల నిర్వహణలో భాగమైన అధికారులు లేదా వ్యవస్థీకృత నేర ముఠాల ప్రమేయం ఉన్న కేసుల్లో మరింత కఠిన నిబంధనలు అమలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.
ఇక, పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేయడంపై కూడా కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకోసం ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు కాగా, త్వరలోనే మరో నాలుగు కోర్టులను కూడా ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని సమాచారం. ఈ కోర్టుల్లో పేపర్ లీకేజీలకు సంబంధించిన కేసులను ఏడాదిలోనే విచారించి తీర్పులు ఇవ్వాలనే లక్ష్యంతో చట్టంలో సవరణలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇలాంటి కేసుల విచారణకు ఎక్కువ సమయం పడుతుండటంతో నిందితులకు శిక్షలు ఆలస్యమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగవంతమైన న్యాయ ప్రక్రియకు ప్రాధాన్యమివ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# కాళేశ్వరం బ్యారేజీలభవిష్యత్‌పై ఫోకస్

(మొదటి తరువాయి)

జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచించిన విధంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు మూడు బ్యారేజులను ఫ్రీ–ఫ్లో (నీటి నిల్వ లేకుండా) విధానంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ పాటు పలువురు సీనియర్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. భవిష్యత్తులో నీటి నిల్వ, పంపింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలా వద్దా అన్న అంశంపై కేవలం రాజకీయ ఒత్తిళ్లు లేదా పైకి కనిపించే పరిస్థితుల ఆధారంగా కాకుండా, అర్హత కలిగిన సాంకేతిక సంస్థల లిఖితపూర్వక సిఫారసుల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి తేల్చిచెప్పారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖకు పంపే లేఖలో ఎన్‌డీఎస్ఏ నివేదికలోని కీలక సిఫారసులు, గత సాంకేతిక పరిశీలనల వివరాలు, కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ పరీక్షల ఫలితాలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీల వివరాలు, ఫోటోలు, ఇతర ఇంజనీరింగ్ ఆధారాలు అన్నింటిని జతచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. "బ్యారేజులను ఎందుకు నీటి నిల్వకు, పంపింగ్‌కు వినియోగించడం లేదనే విషయాన్ని పూర్తి సాంకేతిక ఆధారాలతో కేంద్రానికి వివరించి, సమర్థ సాంకేతిక సంస్థల నుంచి అధికారిక అభిప్రాయం కోరాలి. ప్రభుత్వ నిర్ణయం మొత్తం అధికారిక రికార్డులో ఉండాలి," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు

# యువతరంతో పెట్టుకోవద్దు

(మొదటి తరువాయి)

'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రం చేసిన దాష్టికానికి నిరసనగా వారికి సంఘీభావంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది యువతీ, యువకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ ఆందోళన పేపర్ లీక్‌కి సంబంధించిందే కాదనీ, 12 ఏండ్లుగా కేంద్రం చేస్తున్న మోసాలు, ద్రోహాలపైన యువత ఆగ్రహంగా ఉందన్నారు. అసలు పని చేయకుండా కేవలం మతం పేరుతో తప్పించుకుంటున్నదని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ 24 కోట్ల ఉద్యోగాలు ఇయ్యలేనందుకే యువతరం బయటకొచ్చిందని చెప్పారు. యువతరానికి ఏ రాజకీయ నాయకుడి అండ లేదన్నారు. మేకిన్ ఇండియా అడిగితే లీకిన్ ఇండియాను బీజేపీ ఇచ్చిందని విమర్శించారు. పోరాడుతున్న విద్యార్థులకు అందరం అండగా ఉండాల్సిన అవసరముందని చెప్పారు. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాష్టికాన్ని, అణచివేతను చూస్తే ఎవరి మనసైనా కరగాల్సిందేనని అన్నారు. వాళ్ళు అడిగిన దాంట్లో అన్యాయం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రధాని కుర్చీ అడిగారా?, కేంద్రమంత్రి కుర్చీ అడిగారా?అని అన్నారు. విద్యార్థులు కోరుతున్నట్టుగా ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన పోలీసు కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని కోరారు. అక్రమ కేసుల నమోదుకు క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో కేంద్ర మంత్రుల కొడుకులు లైంగిక దాడులు చేస్తే వెంటనే బెయిల్ వస్తున్నది కానీ పేపర్ లీకులపైన ఎంత అడిగినా సమాధానం మాత్రం ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఏ దేశం కోసం? ఏ ధర్మం కోసం? పేపర్ లీకులపైన సమాధానం చెప్పడం లేదో బీజేపీ నాయకులు చెప్పాలన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పరీక్షా పే చర్చ ఎందుకు చేయట్లేదని అడిగారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధమే ఆపిన మోడీ పిల్లల కన్నీళ్లు, వారి మీద జరుగుతున్న దాడిని ఆపలేరా?అని ప్రశ్నించారు.

**కొడంగల్‌లో దాక్కున్న రేవంత్‌రెడ్డి**

ప్రధాని మోడీపైన తాను కొట్లాడితే రేవంత్ రెడ్డికి ఎందుకు కోపం వచ్చిందని కేటీఆర్ అడిగారు. మోడీని ప్రశ్నిస్తే యూత్ కాంగ్రెస్‌ని ఎందుకు పంపించి తనను అడ్డుకుంటున్నారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో కొట్లాడితే కొడంగల్‌లో రేవంత్ రెడ్డి దాక్కున్నారని విమర్శించారు. దేశమంతా నరేంద్ర మోడీని, ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రశ్నిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం కేసీఆర్‌తోపాటు తనను విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. ఢిల్లీని వణికించి తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి విద్యార్థులకు అండగా నిలబడతామని చెప్పారు. యువత స్వతంత్రంగానే పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, వి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, టి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, ఉపాధ్యక్షులు తుంగబాలు, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిషోర్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌పై 10 శాతం
# అదనపు సుంకాలు..

- -విధించిన ట్రంప్ సర్కారు
- -ట్రంప్ ఆదేశాలతో శుక్రవారం నుంచే అమల్లోకి కొత్త టారిఫ్‌లు
- -యూఎస్ ట్రేడ్ యాక్ట్-1974 సెక్షన్ 301 కింద చర్యలు
- -యూఎస్‌టీఆర్ అధికారిక ప్రకటనతో స్పష్టమైన నిర్ణయం
- -భారత్ ఎగుమతులపై అదనపు సుంకం ప్రభావం పడే అవకాశం
- -టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, రత్నాలు, లెదర్ రంగాలకు ఎదురుదెబ్బ
- -వ్యవసాయ, ఆహార ఉత్పత్తులతో పాటు ఇంజనీరింగ్ వస్తువులపైనా ప్రభావం
- -అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్ కావడంతో ఆందోళనలో భారత పరిశ్రమలు



వాషింగ్టన్
భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా ప్రభుత్వం అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఈ కొత్త సుంకాలు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. అమెరికన్ వ్యాపారాలకు నష్టం కలిగించేలా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాలపై వాణిజ్య చర్యలు తీసుకునేందుకు వీలు కల్పించే 'యూఎస్ ట్రేడ్ యాక్ట్ 1974'లోని సెక్షన్ 301కింద జరిపిన దర్యాప్తు ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్(యూఎస్‌టీఆర్) కార్యాలయం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. అమెరికా భారతదేశానికి అతిపెద్ద ఎగుమతి మార్కెట్. ఈ అదనపు 10 శాతం సుంకం కారణంగా ఎగుమతి రంగాలపై తీవ్రప్రభావం పడే అవకాశం ఉంది. టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, రత్నాలు, ఆభరణాలు, లెదర్ ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు, రసాయనాలు, కొన్ని తయారీ రంగాలు దీనివల్ల దెబ్బతినే అవకాశం ఉంది.

## 1100 రోజులుగా
## జైల్లోనే ఇమ్రాన్ ఖాన్..

(మొదటి తరువాయి)

కూడా ప్రభుత్వ అతడిని అరెస్టు చేసి, జైలులో ఉంచింది. అప్పటినుంచి ఇప్పటిదాకా ఆయన బెయిల్‌పై కూడా విడుదల కాలేదు. ఆయనను కలిసేందుకు కూడా కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అనుమతివ్వడం లేదు. తక్కువసార్లు మాత్రమే ఆయనను కుటుంబ సభ్యులు కలిశారు. ఇమ్రాన్‌ను కలిసి కొన్ని నెలలు అవుతోందని తనయుడు సులైమాన్ ఖాన్ చెప్పారు.గత మార్చి నుంచి తాను, తన సోదరుడు కాసిం ఖాన్ తమ తండ్రిని కలవలేదని అన్నాడు. తండ్రిని కలిసేందుకు అనుమతించడం లేదన్నాడు. ప్రస్తుతం కాసిం ఖాన్, సులైమాన్ ఖాన్.. ఇద్దరూ బ్రిటన్‌లో నివసిస్తున్నారు. తమ తండ్రి ఆరోగ్యం బాగాలేదని, అతడికి అత్యవసర చికిత్స అవసరమని వారు అంటున్నారు. ఈ విషయంలో ప్రపంచం స్పందించి, తమకు సాయం అందించాలని కోరుతున్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇమ్రాన్‌ను కలిసేందుకు పాక్ ప్రభుత్వం ఎవరినీ అనుమతించడం లేదు. ఆ సమయంలో ఇమ్రాన్ సోదరి పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ గురించి అభ్యంతరకవ్యాఖ్యలు చేశారు. అప్పటినుంచి ఇమ్రాన్‌ను కలిసేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తోంది. గత ఫిబ్రవరి 14న పలువురు అంతర్జాతీయ రిటైర్డ్ క్రికెటర్లు పాక్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇమ్రాన్‌ను విడుదల చేయాలని, ఆయనకు న్యాయ సహాయం అందించాలని కోరారు. కానీ, పాక్ ప్రభుత్వం మాత్రం స్పందించలేదు.

## సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపాధ్యాయసమస్యలు పరిష్కరించాలి

-రాష్ట్రముఖ్యమంత్రికి పోస్ట్ కార్డ్ ఉద్యమం.




**అక్షర వేదం/మెట్ పల్లి జూలై 24:** సమగ్ర శిక్ష ఉద్యోగ, ఉపా ధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయల ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవేల శ్యామ్ సుందర్ డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యో గులు,కేజీబీవీ, యుఆర్ఎ స్ ఉపాధ్యాయుల హెల్త్ కార్డు మంజూరి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన సెలవుల మంజూరి చేస్తూ కేర్ టెకర్ల నియామకం చే సి పి ఆర్ సి మంజూరు త దితర సమస్యలపై వెంట నే పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు లేని పరిస్థితుల్లో ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోరుట్ల డి విజన్ కేంద్రంలోని మండ ల విద్యా వనరుల కేంద్రం లో ముఖ్య మంత్రికి పోస్ట్ ద్వారా తమ డిమాండ్ల తో కూడిన పోస్ట్ కార్డులను ప్ర దర్శించారు.ఈ కార్యక్ర మంలో టీఎస్ టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యద ర్శులు పివి ప్రసాద్ ,గడ్డల శ్రీధర్ ,నాయకులు దీపక్ సిఆర్పి లు కార్తీక్ , రాజే శ్వర్, జ్యోతి ,మన్విత, శే ఖర్ తదితరులు పాల్గొ న్నారు.

## బీజేవైయం పట్టణ ప్రధాన కార్యదర్శిగా విజయ్



**అక్షర వేదం/మెట్ పల్లి జూలై 24:** బీజేపీ యువ మోర్చ (బీ జేవైయం) మెట్‌పల్లి ప ట్టణ ప్రధాన కార్యదర్శి గా భీమనాథి విజయ్ ను ని యమించినట్లు పట్టణ అ ధ్యక్షుడు గోపనవేణి రమే ష్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో విజయ్ కు నియామక పత్రాన్ని అంద జేశారు.యువత సమస్య ల పై కమిటీ నిర్ణయం మే రకు పోరాటం చేస్తానని వి జయ్ తెలిపారు.

## అనుకోలేదు పాట విడుదల

-విడుదల చేసిన గోధూరు గ్రామ ప్రజలు.






**అక్షర వేదం/మెట్ పల్లి జూలై 24:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం గోదురు గ్రామంలో శుక్రవారం రోజు ఉదయం అనుకోలేదు అ నే ఫాదర్ ఎమోషనల్ పా ట ను (టి జి ఆర్ ఫోక్) యూట్యూబ్ ఛానళ్లలో గో ధూరు గ్రామ ప్రజల ఆధ్వ ర్యంలో విడుదల చేశారు. నవ మాసాలు మోసి కని పెంచిన తల్లి దండ్రులను పిల్లలు పెద్దవారు అ య్యాక ఏం చేస్తున్నారు అనే నేపద్యం లో పాటను చిత్రీకరించారు. సినీ నటు లు గోధూరు మురళి ప ర్యావేక్షణలో పాట చిత్రీక రించడం జరిగింది.పాట రచన,గానం, డా. గూరు డు గణేష్, స్వర కల్ప న ,పాటకు దర్శకత్వం తే లుకంటి గంగాధర్ చేశా రు,నటి నటులు తల్లిపా త్రలో సుజాత,తండ్రి పా త్రలో డా. గణేష్,కొడుకుల పాత్రలో డా. భూరం సంజీ వ్, ఎషమేనీ గణేష్, కోడ ళ్ళు గా ,అలేఖ్య,సత్తమ్మ నటించారు మరియు గో ధుర్ టీవీ ఫేం గోపు లలి త, భూరం నారాయణ, తాటికొండ పవన్, నటిం చారు జూనియర్ నటులు గూరుడు అభిరామ్, గూ రుడు శ్రీహాన్స్ అద్భుతం గా నటించారు.ఈ పాటకు కెమెరా, గని పటేల్ చేశా రు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ గో దూరు గ్రామం కళలకు పు ట్టిన ఇల్లు అని ,గోదూరు గ్రామం లో నటి నటులకు కొదవ లేదు అని గోదూరు ఒక మినీ ఇండస్ట్రీ అవు తుందని అన్నారు. 60 ఏ ళ్ల పైబడిన తల్లులు కూడా సెలబ్రెటీలుగా మారిపో యారని గుర్తు చేశారు. ఇ ట్టి పాట విడుదల కార్యక్ర మం లో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ,ఉప సర్పం చ్ ఓంకార్ లక్ష్మణ్ ,మాజీ ఎంపీపీ కోటగిరి వెంకట స్వామి,మాజీ సర్పంచు లు,వేముల లింగారెడ్డి, చె ట్ల చంద్ర శేఖర్ గౌడ్,సినీ నటులు గోదూరు మురళి, భూరం నారాయణ తా టికొండ పవన్ గ్రామ ప్రజ లు పాల్గొన్నారు గ్రామ ప్ర జల చేతుల మీద విడుద ల చేయడం జరిగింది అ న్నారు.

## విధులు నిర్వహిస్తున్న ఎస్సై మహేందర్ సస్పెండ్.



**అక్షర వేదం /వరంగల్ జిల్లా ,నెక్కొండ:-జూలై 24.** నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై మహేందర్ సస్పెండ్.. అవినీతి ఆరోపణలు, సివిల్ వివాదాల నేపథ్యంలో సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ.

# ఆస్తి వివాదంలో సొంత అన్నపై హత్య యత్నం

-మెట్‌పల్లిలో జరిగిన కా ల్పుల ఘటనను ఛేదించి న పోలీసులు
-- సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర
-ఉత్తరప్రదేశ్ నుంచి నా టు పిస్టల్ కొనుగోలు -
- న లుగురు నిందితుల అరెస్ట్
-పిస్టల్, రెండు సజీవ కా ర్ట్రిడ్జీలు, మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం




**అక్షర వేదం మెట్ పల్లి/ జూలై 24:** మెట్‌పల్లి పట్టణంలో ఇ టీవల జరిగిన కాల్పుల ఘటన కేసును జగిత్యాల జిల్లా పోలీసులు సమర్థ వంతంగా ఛేదించారు. సొంత అన్న భార్యపై ఆస్తి వివాదాల నేపథ్యంలో ముందస్తు పథకం ప్రకారం హత్యాయత్నానికి పాల్ప డినట్లు దర్యాప్తులో వెలు గులోకి వచ్చింది. ఈ కేసు లో ప్రధాన కుట్రదారులతో పాటు మొత్తం నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, హత్యాయత్నానికి ఉప యోగించిన నాటు పిస్టల్, రెండు సజీవ కార్ట్రిడ్జీలు, బుల్లెట్స్, ఒక మోటార్ సై కిల్, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అ శోక్ కుమార్, ఐపీఎస్ ఆ దేశాల మేరకు, మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు పర్య వేక్షణలో, మెట్‌పల్లి సిఐ బి. సురేష్ బాబు, ఎస్సై పి. కిరణ్ కుమార్ మరి యు వారి బృందం సాంకే తిక ఆధారాలు, శాస్త్రీయ సాక్ష్యాలు, ఆర్థిక లావా దేవీలు మరియు నింది తుల కదలికలను విశ్లేషిం చి కేసును విజయవంతం గా ఛేదించారు.ఘటనకు దారితీసిన ఆస్తి వివాదం

మెట్‌పల్లి పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్ A-1 మరి యు గోనెల రాజం సొంత అన్నదమ్ములు.కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమి మరియు నివాస గృహానికి సంబంధించి చా లా కాలంగా ఇరు కుటుం బాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి.ఈ క్ర మంలో A-1 గోనెల శంకర్ మరియు అతని భార్య గో నెల అనూషా-2 కుటుం బ సభ్యులకు తెలియకుం డా గోదూర్ రోడ్డులో ఉన్న సుమారు 58 గుంటల వ్య వసాయ భూమిని విక్ర యించడంతో పాటు నివా స గృహాన్ని కూడా అనూ ష పేరుపై రిజిస్ట్రేషన్ చే యించుకున్నారు. ఈ విష యమై రాజం మరియు అ తని భార్య గోనెల లక్ష్మి త మ వాటా కోరుతూ ప్రశ్నిం చడంతో ఇరు కుటుంబాల మధ్య తీవ్ర విభేదాలు ఏ ర్పడ్డాయి.ఈ ఆస్తి వివా దాల నేపథ్యంలో 2020 లో ఒకసారి, 2023లో మ రోసారి లక్ష్మి మరియు ఆ మె భర్తపై కర్రలతో దాడి చే సి ప్రాణహాని బెదిరింపుల కు పాల్పడగా, ఆ రెండు సందర్భాల్లోనూ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. అయిన ప్పటికీ వివాదాలు కొనసా గుతుండటంతో, లక్ష్మి అ డ్డుగా ఉంటే ఆస్తి మొత్తం తమ ఆధీనంలోకి రాదనే ఉద్దేశ్యంతో ఆమెను హ త్య చేయాలని A-1, A-2 మరియు A-3 కుట్ర పన్నా రు.హత్యకు సుపారీ -- యూపీ డ్రైవర్‌ను ప్రలోభ పెట్టిన నిందితులు ఆస్తి వి వాదాన్ని శాశ్వతంగా ము గించేందుకు గోనెల శంకర్‌ా-1,అతని భార్య అనూ షా-2 మరియు వారి బం ధువు గోపి ముత్తయ్య ా-3 తమ వద్ద జేసీబీ డ్రై వర్‌గా పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ జిల్లా కు చెందిన సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ ా- 4ను సంప్రదించారు.

సచిన్ కుటుంబ ఆర్థిక పరి స్థితి, అతనికి ఉన్న కు టుంబ బాధ్యతలు మరి యు సౌదీ అరేబియాకు వెళ్లాలనే ఆశను ఆసరాగా చేసుకుని, లక్ష్మిని హత్య చేస్తే భారీ మొత్తంలో డ బ్బుతో పాటు సౌదీ వెళ్లేం దుకు అవసరమైన ఆర్థిక సహాయం కూడా అంది స్తామని ఆశ చూపి హత్య కు ఒప్పించారు. దీంతో A-4 వారి ప్రతిపాదనకు అంగీకరించాడు.ఉత్తరప్రదేశ్ నుంచి నాటు పిస్టల్ కొనుగోలు ముందస్తు పథ కం ప్రకారం A-4 సచిన్ వర్మ 2026 మార్చి నెలలో ఉత్తరప్రదేశ్‌కు వెళ్లాడు. అ క్కడ ప్రయాగ్‌రాజ్‌లోని త్రి వేణి సంగమం వద్ద ఒక అ పరిచిత సాధువు నుంచి రూ.40,000 చెల్లించి ఒక నాటు పిస్టల్ మరియు మూడు సజీవ కార్ట్రిడ్జీల ను కొనుగోలు చేశాడు. ఇందుకోసం A-1 తన ఫో న్‌పే ఖాతా ద్వారా రూ. 35,000 పంపించాడు. త దనంతరం మార్చి 10 20 26న సచిన్ ఆ నాటు పిస్ట ల్ మరియు కార్ట్రిడ్జీలను మెట్‌పల్లికి తీసుకొచ్చి గో నెల శంకర్‌కు అప్పగిం చాడు.హత్యకు కుట్ర -- పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రణాళిక. నింది తులు పలుమార్లు సమా వేశమై హత్యను ఏ విధం గా అమలు చేయాలి, అ నంతరం పోలీసుల దర్యా ప్తును ఎలా తప్పుదోవ ప ట్టించాలి అనే అంశాలపై ముందుగానే ప్రణాళిక రూ పొందించారు.వేసవి కా లంలో గోనెల లక్ష్మి మరి యు ఆమె భర్త ఇంటి ముందు వరండాలో నిద్రిం చే అలవాటు ఉండటంతో అదే అవకాశాన్ని ఉపయో గించుకుని కాల్చి చంపాల ని నిర్ణయించారు. అనంత రం బయట నుంచి వచ్చి న గుర్తుతెలియని వ్యక్తు లు లేదా దోపిడీదారులు కాల్పులు జరిపినట్లుగా నమ్మించే కథనం సృష్టిం చాలని కూడా ముందు గానే కుట్ర పన్నారు. జూన్ 9 2026న A-1, A-2, A-3 మరియు A-4 సమా వేశమై హత్య అమలుకు సంబంధించిన తుది కా ర్యాచరణ రూపొందించా రు. కాల్పులు జరిగిన త ర్వాత ఒకరితో ఒకరు మొ బైల్ ఫోన్ ద్వారా మాట్లా డకుండా, అవసరమైతే ప్ర త్యక్షంగా మాత్రమే కలు సుకోవాలని నిర్ణయించు కున్నారు. ఈ విధంగా చే స్తే పోలీసులకు ఎలాంటి సాంకేతిక ఆధారాలు ల భించవని భావించారు.

హత్యాయత్నంమొదటి ప్రయత్నం జూన్ 13 202 6న సచిన్ వర్మ నాటు పి స్టల్‌తో లక్ష్మి ఇంటి వద్దకు వెళ్లినప్పటికీ భయంతో కా ల్పులు జరపకుండా తిరిగి వెళ్లిపోయాడు.రెండో ప్ర యత్నం జూన్ 16 2026 అర్ధరాత్రి 1.30 గంటలకు

A-1, A-2 మరియు ా-3 ప్రోత్సాహంతో A-4 తన ముఖానికి రుమాలు కట్టు కొని ా-1కు చెందిన హోం డా పాషన్ ప్రో మోటార్ సై కిల్‌పై లక్ష్మి ఇంటికి వెళ్లా డు. ముందుగా పరిస్థితిని గమనించి, అనంతరం ఇం టి ప్రాంగణంలోకి ప్రవేశిం చి వరండాలో నిద్రిస్తున్న గోనెల లక్ష్మిపై నాటు పిస్ట ల్‌తో కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి బాధితురాలి ఎడమ చెంప భాగంలో తగిలింది. కాల్పుల శబ్దం వినిపించ డంతో A-4 అక్కడి నుంచి పరారయ్యాడు.కాల్పుల అనంతరం నిందితులు ఈ ఘటనను గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, కర్రలతో దాడి చేసినట్లుగా చిత్రీక రించే ప్రయత్నం చేశారు. A-1 తనకు ఏమీ తెలియ నట్లు పొరుగువారికి ఫోన్ చేసి నాటకం ఆడగా, A-4 ను వెంటనే ఉత్తరప్రదేశ్‌కు పంపించి కేసులో ఆధారా లు లభించకుండా జాగ్రత్త లు తీసుకున్నారు.

**పోలీసుల దర్యాప్తు**

బాధితురాలికి జరిగిన శస్త్ర చికిత్సలో ముఖం నుంచి బుల్లెట్ బయటకు రావ డంతో కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. పోలీ సులు సాంకేతిక ఆధారా లు, సీసీటీవీ ఫుటేజీలు, సాక్షుల వాంగ్మూలాలు, ఆ ర్థిక లావాదేవీలు, మొబైల్ విశ్లేషణ మరియు నింది తుల కదలికలను సమగ్రం గా పరిశీలించి హత్యకు ప న్నిన కుట్రను ఛేదించారు.

**-నిందితుల అరెస్ట్**

- A-1: గోనెల శంకర్ అ లియాస్ జేసీబీ శంకర్, మెట్‌పల్లి జూన్ 16 2026న అరెస్ట్, రి మాండ్.
- A-2: గోనెల అనూష మెట్‌పల్లి జూన్ 28 2026న అరెస్ట్, రి మాండ్.
- A-3: గోపి ముత్తయ్య అలియాస్ ముత్తన్న మెట్‌పల్లి జూన్ 16 2026న అరెస్ట్, రిమాండ్.
- A-4: సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్ -- జూలై 20 2026న ఉత్తరప్ర దేశ్ ప్రదేశ్‌లో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ వారెంట్ పై మెట్‌పల్లికి తరలిం చి జులై 24 2026న న్యాయస్థానంలో హాజ రుపరచగా రిమాండ్ విధించబడింది.

**స్వాధీనం చేసుకున్న ఆస్తులు**

– హత్యాయత్నానికి ఉ పయోగించిన ఒక నా టు పిస్టల్– రెండు సజీ వ కార్ట్రిడ్జీలు/బుల్లెట్స్.
– హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్ TS-21-A-8543
– ఐఫోన్–11 మొబైల్ ఫో న్ (A-4~).

**పోలీసు బృందానికి అభినందనలు**

అంతర్రాష్ట్ర స్థాయిలో ద ర్యాప్తు నిర్వహించి, ఉత్త రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, సంచలనం సృష్టించిన ఈ హత్యాయత్నం కేసును వి జయవంతంగా ఛేదించిన మెట్‌పల్లి సిఐ బి. సురేష్ బాబు,ర్ పి. కిరణ్ కుమా ర్ మరియు వారి దర్యాప్తు బృందాన్ని జగిత్యాల జి ల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్, అలాగే మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు ప్ర త్యేకంగా అభినందించా రు.

# విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి అమానుషం

-విద్యార్థుల పట్ల పోలీస్ వ్యవహార శైలి దారుణం

**మంథని, అక్షర వేదం జూలై 24** దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విధానాలపై దుద్దిళ్ల శ్రీను బాబు ఘాటుగా స్పందించారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, పేపర్ లీకేజీలు అవకతవకలు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. దేశ యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన మోదీ ప్రభుత్వం, కనీసం పోటీ పరీక్షలను కూడా పకడ్బందీగా



నిర్వహించలేకపోతోందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అసమర్థ పాలన వల్లనే విద్యార్థులు, నిరుద్యోగులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దుద్దిళ్ల శ్రీనుబాబు డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, వారి భవిష్యత్తును నీరు గార్చిన కేంద్ర ప్రభుత్వానికి పదవిలో కొనసాగే హక్కు లేదని స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగ, ప్రవేశ పరీక్షల నిర్వహణలో పూర్తిస్థాయి పారదర్శకతను కాపాడాలని కోరారు. ప్రతిపక్ష నాయుడు రాహుల్ గాంధీ ఎంపీ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున లను అక్రమంగా ఆరెస్ట్ హెమమైన చర్య అని, వారిని బస్సుల్లో కూడా నిర్బంధించి తీసుకువెళు తుంటే విద్యార్థుల కోసం వారు నినాదించిన తీరు యావత్ దేశాన్ని కట్టిపడేసిందని అన్నారు.

తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, విద్యావ్యవస్థలో అక్రమాలను అరికట్టి, దేశ యువతకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ కార్గే ఆధ్వర్యంలో తామంతా విద్యార్థులకు అండగా నిలిచి పోరాడుతారని శ్రీనుబాబు స్పష్టం చేశారు..

# వివిధ కేసులలో పట్టుబడ్డ వాహనాల వేలం

**ఆమనగల్లు, అక్షర వేదం జూలై 24** ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న పలు వాహనాలను శుక్రవారం ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం వేశారు. ప్రభుత్వ ధర రూ.89.000 నిర్ణయించగా, అత్యధికంగా రూ. 1,22,130 కు విక్రయించారు. అలాగే 34 కేసులకు సంబంధించిన 88.7 లీటర్ల నాటుసార, 3283 కిలోల



నల్ల బెల్లం, 4.1 లీటర్ల మద్యం, 5.2 లీటర్ల బీర్లను ఆమనగల్లు స్వర సముద్రం చెరువులో పోసి ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో డిపి ఈవో శ్రీనివాసరెడ్డి,సీఐ బద్యనాథ్ చౌహాన్, ఎస్సైలు శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్,అరుణ్ కుమార్, స్వప్న, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాస్తారోకో నిర్వహించిన విద్యార్థి సంఘాలు




**మంథని, అక్షర వేదం, జులై 24**
నీట్ పరీక్షల నిర్వహణ లో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలో రాష్ట్ర వ్యాప్త బంద్ నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను మూసివేసి ర్యాలీ చేపట్టిన విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ఇన్‌చార్జి కెక్కర్ల సందీప్ మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, ఎన్‌టీఏ వ్యవస్థను రద్దు చేసి రాష్ట్రాలకు పరీక్షల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేసులు నమోదు చేయడం, పోలీసు చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కౌన్సిలర్ నూకల కమల్, డిగంబర్, సాదుల శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు..

## గుండంపల్లి గ్రామంలో సఫాయి కార్మిక సిబ్బందికి శానిటైజర్‌లు, రెయిన్‌కోట్లు పంపిణీ



**అక్షర వేదం / మల్లాపూర్ / జులై :24**
మండలం లో ని గుండంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో సఫాయి సిబ్బందికి శానిటైజర్‌లు రెయిన్‌కోట్లు పంపిణీ చేయడం జరిగింది. వర్షాకాలంలో పారిశుధ్య సేవలను అందిస్తున్న సఫాయి సిబ్బంది ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వారికి అవసరమైన రక్షణ సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య మాట్లాడుతూ, గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సఫాయి సిబ్బంది సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం, భద్రతకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, కార్యదర్శి కవిత, కారోబార్ రాజేష్ మరియు సఫాయి కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

# సోమాలియా చిన్నారికి కేర్ హాస్పిటల్స్‌లో పునర్జన్మ



**హైదరాబాద్, జూలై 24 (అక్షర వేదం):**
సోమాలియాకు చెందిన 9 నెలల చిన్నారి మాస్టర్ షఫీ మహమ్మద్ హుస్సేన్‌కు ప్రాణాపాయ స్థితికి చేరిన హైడ్రోసెఫాలస్, అరుదైన కొరాయిడ్ ప్లెక్సస్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌కు కేర్ హాస్పిటల్స్ వైద్యులు ఒకే శస్త్రచికిత్సలో రెండు క్లిష్ట న్యూరోసర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ లక్ష్మీనాథ్ శివరాజు నేతృత్వంలోని బృందం ముందుగా వీపీ షంట్ అమర్చి మెదడుపై ఒత్తిడిని తగ్గించి, అనంతరం కణితిని పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. బయాప్సీ పరీక్షలో కన్సల్టెంట్ పాథాలజిస్ట్ డాక్టర్ విజయ అరుదైన పీడియాట్రిక్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌గా నిర్ధారించారని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం మెరుగుపడి మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు. శిశువుల్లో అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక



**అక్షర వేదం / మల్లాపూర్ : జులై 24:**
మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మారంపల్లి తిరుపతి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ తిరుపతికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రమేష్, గంగారం, విజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# "డోర్నకల్‌లో రాజకీయాలపై మౌనం".

**-"కెమెరా ముందు మాట్లాడేందుకు వెనుకంజ".**

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్:-జులై 24.**
ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకకు ఎంతో ప్రాధాన్యం ఉన్నప్పటికీ, డోర్నకల్ పట్టణంలో మాత్రం రాజకీయ అంశాలపై కెమెరా ముందు బహిరంగంగా మాట్లాడేందుకు చాలా మంది వెనుకంజ వేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా---కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లేదా ఇతర పార్టీల కార్యకర్తలైనా---బహిరంగంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఆసక్తి చూపడం అరుదుగా కనిపిస్తోంది. కొద్దిమంది మాత్రమే ఎలక్ట్రానిక్ మీడియా కెమెరా ముందు మాట్లాడేందుకు ముందుకు వస్తుండగా, చాలా మంది మాత్రం "రాజకీయాలకు దూరంగా ఉంటేనే మంచిది" అనే ధోరణిని అవలంబిస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. స్థానికుల అభిప్రాయం ప్రకారం, గతంలో ఏదో ఒక రాజకీయ పార్టీలో ఉన్న పరిచయాలు లేదా వ్యక్తిగత సంబంధాల కారణంగా ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భావన కూడా దీనికి ఒక కారణంగా చెబుతున్నారు. "మీ రాజకీయాలు మీవి... నన్ను అడగకండి, నేను కూడా మీ రాజకీయాల్లో జోక్యం చేసుకోను" అనే మనస్తత్వం పట్టణంలో బలంగా కనిపిస్తోందని అంటున్నారు. డోర్నకల్ పట్టణంలో ప్రస్తుతం వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చి స్థిరపడిన వారి సంఖ్య ఎక్కువగా ఉండటం, పాత తరానికి చెందిన అనేక పెద్ద కుటుంబాలు హైదరాబాద్, విదేశాలు లేదా ఇతర నగరాలకు పిల్లల భవిష్యత్తు కోసం వెళ్లిపోవడం వల్ల పట్టణంలో సామాజిక నాయకత్వం తగ్గిందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. "ఒక ఊరికి పెద్దమనిషి, అంబోతు ఉంటేనే ఆ ఊరికి ఒక దిశ ఉంటుంది" అనే పాత నానుడిని గుర్తు చేస్తూ, ప్రస్తుతం అలాంటి మార్గనిర్దేశం చేసే పెద్దలు కనిపించడం లేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇంకొందరు మాత్రం రాజకీయాలపై బహిరంగంగా మాట్లాడకుండా, వైన్ షాపులు, రైల్వే స్టేషన్ లేదా స్నేహితుల మధ్య అనధికారిక చర్చల్లో మాత్రం తీవ్ర విమర్శలు, ఘాటు వ్యాఖ్యలు చేయడం సాధారణంగా కనిపిస్తోందని అంటున్నారు.

# కేజికేఎస్ గీతన్నల రాష్ట్ర చైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్


**-కార్యక్రమానికి అతిథిగా గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు**



**అక్షర వేదం /హైదరాబాద్ , సుందరయ్య విజ్ఞాన కేంద్రం :-జులై 24.**
తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" రాష్ట్ర బస్సు యాత్ర పోస్టర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని లిసుందరయ్య విజ్ఞాన కేంద్రం (టీపిఎస్కే హాల్)లిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేజికేఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మి ఫౌండేషన్ చైర్మన్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, గీత కార్మికుల హక్కుల పరిరక్షణ, గీత వృత్తి అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, గీత కార్మిక కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపడుతున్న 'గీతన్నల చైతన్య యాత్ర'ను ప్రతి గీత కార్మికుడు తన సొంత కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వారి లిసంక్షేమం కోసం అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన రూ.4,000 పెన్షన్, ప్రమాద మరణ ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంపు, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్, అలాగే వృత్తి నిర్వహించే ప్రతి గీత కార్మికుడికి 'కాటమయ్య రక్షణ కవచం' వంటి సంక్షేమ హామీలను ప్రభుత్వం త్వరితగతిన అమలు చేసి గీత కార్మిక కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు...అదేవిధంగా, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 2న మహబూబాబాద్ (మానుకోట)లో ప్రారంభమయ్యే రాష్ట్ర బస్సు యాత్రకు కేసముద్రం మండలంతో పాటు ఉమ్మడి మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి గీత కార్మికులు, యువత, సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి చైతన్య యాత్రను విజయవంతం చేయాలని చిలువేరు సమ్మయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, ప్రభులింగం గౌడ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేదరి మహేంద్ర డెకరేషన్ వృత్తిదారులు చైతన్యం కావాలి

**-ప్రతాపగిరి శ్రీనివాసు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**
**-తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం**



**అక్షర వేదం/ హనుమకొండ**
అన్నపూర్ణ టెంట్ హౌస్ (కోరుట్ల రమేష్ ) నీయర్ అంబేద్కర్ భవన్ హన్మకొండ నందు చిలివేరు రవికుమార్ (హన్మకొండ జిల్లా డెకొరేషన్స్ కమిటీ అధ్యక్షులు,)పట్టణ కమిటీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కోరుట్ల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు,షేర్ల దిలీప్,జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు దండుగుడుం రాజయ్య పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రతాపగిరి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా డెకరేషన్ వృత్తిదారులు ఏకతాటిపైకి వస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో హన్మకొండ జిల్లాలో 56 మందికి పైగా డెకరేషన్ వృత్తిదారులు సంఘంలో సభ్యులుగా చేరారు. జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డెకరేషన్ వృత్తిదారుల సమావేశం నిర్వహించార ఈ సమావేశంలో లి2026 జూలై 28వ తేదీ మంగళవారం మృధ్యాహ్నం 2:00 గంటలకు సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర నాయకులు హాజరై, డెకరేషన్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించనున్నారు. అలాగే డెకరేషన్ విభాగం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నారు. హన్మకొండ జిల్లా పరిధిలోని డెకరేషన్ వృత్తిదారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు లిప్రతాపగిరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. లిసమావేశ స్థలం. త్వరలో ప్రకటించ బడునన్నారు

## రెనో-16 సిరీస్ విడుదల చేసిన ఒప్పో ఇండియా




**వరంగల్, జూలై 24 (అక్షర వేదం)**
ఒప్పో ఇండియా కొత్త రెనో-16, రెనో-16సీ స్మార్ట్‌ఫోన్లతో కూడిన రెనో-16 సిరీస్ ను విడుదల చేసినట్లు ఒప్పో ఇండియా పీఆర్, కమ్యూనికేషన్స్ హెడ్ గోల్డీ పట్నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏఐ పోర్ట్ రైట్ కెమెరా, ఏఐ రీమిక్స్ కలేజ్, పాప్ కామ్, పోపాట్ 2.0, ఏఐ స్నాప్ కీ, ఏఐ మైండ్ స్పేస్ వంటి ఏఐ ఫీచర్లు ఇందులో ఉన్నాయని తెలిపారు. 50ఎంపీ 3.5 ఎక్స్ టెలిఫోటో కెమెరా, 4కే 60ఎఫ్ పీఎస్ హెచ్ డీఆర్ వీడియో రికార్డింగ్, కలర్ ఓఎస్ 16, హాలోవర్స్ 3డీ డిజైన్ ప్రధాన ఆకర్షణలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ తొలి స్మార్ట్ కెమెరా కంపానియన్ ఒప్పో బుబుల్, అలాగే ఆక్టివ్ నాయిస్ కాన్సలేషన్ ఫీచర్‌తో ఒప్పో ఎన్కో ఎయిర్ 5 ఇయర్‌బడ్స్‌ను కూడా విడుదల చేసినట్లు తెలిపారు. యువత సృజనాత్మకత, వ్యక్తిత్వాన్ని మరింత మెరుగ్గా వ్యక్తీకరించేలా ప్రీమియం డిజైన్, శక్తివంతమైన కెమెరా, ఏఐ ఫీచర్లతో రెనో-16 సిరీస్‌ను రూపొందించామని తెలిపారు.

## సర్ ప్రక్రియలో పాల్గొన్న 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీఇంచార్జి(న్యాయవాది)ఆకుల ప్రవీణ్



**అక్షర వేదం/మెట్ పల్లి జూలై 24:**
మెట్‌పల్లి లో కోరుట్ల 19వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఆకుల ప్రవీణ్ స్పె షల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫారాన్ని నింపి, ఓటరు జా బితా సవరణ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా 19వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఆకుల ప్రవీ ణ్ మాట్లాడుతూ, ప్రజా స్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలక మైనదని, ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో స క్రమంగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటికి వచ్చే బూత్ లెవల్ అధికారులకు (బి ఎల్ ఓ) అవసరమైన ప త్రాలు, వివరాలు అందిం చి సర్ ఎన్యూమరేషన్ ప్ర క్రియను తప్పనిసరిగా పూ ర్తి చేయాలని కోరారు. అ లాగే ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, వయస్సు తదితర వివరా లను ఒకసారి పరిశీలించి, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సవరించుకో వా లని సూచించారు. అర్హు లైన ఒక్క ఓటరు కూడా ఓ టు హక్కుకు దూరం కా కుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చే సుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపే తం చేయడంలో ప్రతి ఓ టరు భాగస్వామి కావా లని 19వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ఆకుల ప్రవీణ్ పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి యువత, విద్యార్థులతో కలిసి పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు.




**అక్షర వేదం/హైదరాబాద్ ,ఇందిరా పార్క్:-జులై 24.**
ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న అణచివేత, దాష్టీకానికి నిరసనగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బి ఆర్ ఎస్ వి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది .ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ యువత, విద్యార్థులతో కలిసి పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి , రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, తుల ఉమ తదితరులు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం... బచ్చన్నపేట సర్పంచ్ ఆల్వాల నర్సింగారావు



**బచ్చన్నపేట, జూలై 24(అక్షరవేదం):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తోందని బచ్చన్నపేట సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో లబ్ధిదారులు ఆల్వాల సంధ్య-దేవేందర్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలో, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిద్దులగుట్ట చైర్మన్ ఈదులకంటి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు పురాణం శ్రీనివాస్, కనకం లావణ్య విజయ్, చిలుముల సుధాకర్ రెడ్డి, మహమ్మద్ గౌస్, మీల్లాపురం జలంధర్, చిక్కుడు మల్లేశం, దేవరకొండ రమేష్, జిల్లా బుచ్చయ్యతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎర్జర్ల రైతు వేదిక లో జరగబోవు మీటింగికి ఎమ్మెల్యే హాజరవుతారు రైతులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి.




**అక్షర వేదం/ మరిపెడ మండలం, ఎర్జర్ల :-జులై 24.**
మన ఎర్జర్ల గ్రామం నందు జరగబోయే మీటింగ్ కి మన కలెక్టర్ మేడం , ఎమ్మెల్యే సార్, మరియు జిల్లా అధికారులు, మరియు మండల అధికారులు వస్తున్నారు కావున. ఎర్జర్ల మరియు ధర్మారం గ్రామ రైతులు అందరు హాజరుకాగలరు.

**ఇట్లు**
**మీ యొక్క వ్యవసాయ శాఖ**

## ఢిల్లీలో యువత, విద్యార్థులపై లాఠీ-చార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం...

**మాలోత్ నెహ్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**




**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా ,దోర్నకల్ నియోజకవర్గం :-జులై 24 .**
ఢిల్లీలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువత,విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దురదృష్టకరం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,దోర్నకల్ నియోజకవర్గానికి చెందిన మాలోత్ నెహ్రూ నాయక్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో తమ హక్కుల కోసం గొంతెత్తిన యువత, విద్యార్థులను చర్చల ద్వారా సమాధానం చెప్పాల్సింది పోయి,బిజెపి ప్రభుత్వం బలప్రయోగానికి పాల్పడటం ఏమాత్రం సమంజసం కాదన్నారు. యువత దేశ భవిష్యత్తు అని చెప్పుకునే బిజెపి ప్రభుత్వం, వారి సమస్యలను పరిష్కరించకుండా అణచివేత చర్యలకు దిగడం బాధాకరమని పేర్కొన్నారు.గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతూ, యువత గొంతును గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**మాలోత్ నెహ్రూ నాయక్**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు**
**దోర్నకల్ నియోజకవర్గం.**

## విద్యాసంస్థల "బంద్" విజయవంతం...




**అక్షర వేదం/సిద్ధిపేట జిల్లా:-జులై 24**
విద్యార్థి యువజన సంఘాల విద్యాసంస్థల "బంద్" విజయవంతం... అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ బీఎస్పి సంఘాల ఆధ్వర్యంలో స్కూల్లు కాలేజీల బంద్ సక్సెస్... నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి....

మీ
జనగాం రాజ్ కుమార్ ఎఐఎస్ఎఫ్
జిల్లా అధ్యక్షులు సిద్దిపేట

# తొలి ఏకాదశి విశిష్టత



**మంథని, అక్షర వేదం, జూలై 24**
శనివారం తొలి ఏకాదశి పర్వదినము రోజు శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి ప్రవేశిస్తారని పురాణ విశ్వాసము
హిందూ ధర్మచక్రం తెలుగు పంచాంగం ప్రకారం తిథుల్లో ఏకాదశి విశిష్టమైనది. ఒక సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో 3 ఏకాదశులు చాలా పవిత్రమైనవి.
1.ఆషాఢ శుద్ధ ఏకాదశి తొలి లేదా పెద్ద ఏకాదశి
2. కార్తీక శుద్ధ ఏకాదశి
3.మార్గశిర శుద్ధ ఏకాదశి ముక్కోటి ఏకాదశి ఈ మూడు ఏకాదశులు శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనవి. ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.
ఈ ఏడాది 2026 జూలై 25 శనివారంఆషాఢ శుద్ధ ఏకాదశి.
తొలి ఏకాదశితో తోసుకొచ్చే పండుగలు హిందూ సంప్రదాయంలో తొలి ఏకాదశికి అత్యంత ప్రాధాన్యం ఉంది.
దీనినే శయన ఏకాదశి దేవశయని ఏకాదశి అని కూడా అంటారు. అతి ప్రాచీన తెలుగు పంచాంగం ప్రకారం తొలి ఏకాదశి నుంచే తెలుగు సంవత్సరంలో పండుగలు ప్రారంభం అవుతాయి.
అందుకే తొలి ఏకాదశితో పండుగలు తోసుకొస్తాయి అనే నానుడి వచ్చింది. ఈ రోజు ఉపవాస జాగారాలతో శ్రీమహావిష్ణువును పూజిస్తే కోరిన కోర్కెలన్నీ నెరవేరుతాయి. తొలి ఏకాదశి విశిష్టత శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి ప్రవేశించే పుణ్యతిథి తొలి ఏకాదశి. ఎందుకు నిద్రపోతారు. తొలి ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై యోగనిద్రలోకి వెళ్తాడు. తిరిగి 4 నెలల తరువాత అంటే కార్తిక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటాడు.ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ చాతుర్మాసం ఆధ్యాత్మిక సాధనకు, పూజలు, వ్రతాలకు, దానధర్మాలకు అత్యంత పవిత్రమైనది. ఇదే సమయంలో సృష్టి, స్థితి, లయ కారకత్వాలు పరమశివుడికి, ఇతర దేవతలకు అప్పగించబడతాయి.
ఏకాదశి ఎలా ఏర్పడింది పురాణ కథ శ్రీ మహావిష్ణువు మురాసురుడు అనే రాక్షసునితో యుద్ధం చేసి అలిసిపోయి సింహావతి అనే గుహలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అప్పుడు ఆ రాక్షసుడు విష్ణుమూర్తిని సంహరించాలని చూశాడు.
వెంటనే విష్ణువు శరీరం నుండి యోగమాయ శక్తి వెలువడి మురాసురుని సంహరించింది. ఈ శక్తి పౌర్ణమి నుంచి 11వ రోజు జన్మించినందున, విష్ణువు ఆ శక్తిని ఏకాదశి తిథి గా ఉంటూ పూజలందుకోమని వరం ఇచ్చాడు.
అప్పటినుండి ఏకాదశి తిథి స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైంది.
తొలి ఏకాదశి పూజా విధానం
1. ఉపవాసం
2. సకల పాపాలు తొలగి, కోరికలు నెరవేరతాయి. ఒక్క ఏకాదశి ఉపవాసం కోటి పుణ్యాలతో సమానం.
2. స్నానం సూర్యోదయంతో నదీస్నానం. వీలుకానివారు ఇంట్లో నీటిలో నదీ జలాలు ఆవాహన చేసి స్నానం చేయాలి.
3.పూజ ఆవునేతితో దీపారాధన. లక్ష్మీ నారాయణులను పూజించాలి.
విష్ణువును పంచామృతాలతో, గంగా జలంతో అభిషేకించాలి.
పసుపు రంగు పూలు, తులసి దళాలతో అర్చన చేయడం ఎంతో శ్రేయస్కారం.
విష్ణు సహస్రనామ పారాయణ చేస్తే అంతా శుభం కలుగుతుంది.
4. నివేదన
చక్రపొంగలి, కొబ్బరికాయ, అరటిపండ్లు నివేదించాలి.
5.జాగరణ రాత్రంతా భగవంతుని కీర్తనలు, భాగవత కథలు వింటూ జాగారం చేయాలి.
తొలి ఏకాదశి ప్రత్యేకం పేలపిండి.
తొలి ఏకాదశి రోజు వడ్లతో చేసిన పేలాల్లో బెల్లం, యాలకులు వేసి దంచి పిండిగా చేసి నివేదిస్తారు.
ఎందుకంటే
ఆరోగ్యానికి మంచిది. వర్షాకాల వ్యాధుల నుండి రక్షణ.
రైతులు పొలాల్లో విత్తనాలు చల్లితే వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని నమ్మకం.
ఏకాదశి ఉపవాసం సమయం 2026
ప్రారంభం జూలై 24, శుక్రవారం సాయంత్రం సూర్యాస్తమయం నుండి నియమాలు సాత్విక ఆహారం, బ్రహ్మచర్యం పాటించాలి.
పారణ ద్వాదశి జూలై 26 ఆదివారం ఉదయం స్నానం, పూజ అనంతరం సద్బ్రాహ్మణునికి భోజనం పెట్టి మ.1:30 లోపు భోజనం చేసి ఉపవాసం విరమించాలి.
**సారాంశం:**
తొలి ఏకాదశి రోజు శ్రీహరి నిద్రలోకి వెళ్లి, మనకు సాధనకు, శుద్ధికి 4 నెలల సమయం ఇస్తాడని పురాణాలు చెబుతున్నాయి..

# మీ సేవ నిర్వాహకులకు నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలపై అవగాహన

**మధ్యవర్తులను నమ్మొద్దు.. ట్రైల్ బ్లేజర్ ప్రతినిధినే సంప్రదించాలి: సహాయ కార్మిక కమిషనర్ వేణుగోపాల్**



**అక్షర వేదం ప్రతినిధి, మల్దకల్:**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న కార్మికుల నమోదు, సభ్యత్వ పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు, సహజ మరణం మరియు ప్రమాద మరణం బీమా క్లెయిమ్‌లపై జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవ నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ వేణుగోపాల్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ, మీ సేవ నిర్వాహకుల సంఘం అధ్యక్షుడు సురేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు. సహాయ కార్మిక కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ కార్మికునికి చేరేలా మీ సేవ నిర్వాహకులు చొరవ తీసుకోవాలని కోరారు. 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, గత 12 నెలల్లో కనీసం 90 రోజులు నిర్మాణ పనుల్లో పనిచేసిన కార్మికులు నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. నమోదు కోసం ఫారం-27, ఉద్యోగ ధృవీకరణ పత్రం, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రం, నామినీ వివరాలు అవసరమని వివరించారు. మీ సేవ కేంద్రాల ద్వారా రూ.110 రుసుముతో నమోదు, సభ్యత్వ పునరుద్ధరణ చేయించుకోవచ్చని, గడువు ముగియకముందే రెన్యువల్ తప్పనిసరిగా చేయించాలని సూచించారు. వివాహ కానుక, ప్రసూతి సహాయం, విద్యా సహాయం, వికలాంగ సహాయం, అంత్యక్రియల సహాయం, సహజ మరణం, ప్రమాద మరణం వంటి సంక్షేమ పథకాలతో పాటు 54 రకాల నిర్మాణ కార్మిక వృత్తులకు చెందిన వారు సంక్షేమ బోర్డులో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. క్లెయిమ్ దరఖాస్తులకు అవసరమైన పత్రాలను గెజిటెడ్ అధికారి ధృవీకరించిన కలర్ జిరాక్స్ ప్రతులతో మాత్రమే మీ సేవ కేంద్రాల ద్వారా సమర్పించాలని సూచించారు.
**ట్రైల్ బ్లేజర్ ద్వారా బీమా క్లెయిమ్‌లు**
2025 జూలై 24 నుంచి సహజ మరణం, ప్రమాద మరణం బీమా క్లెయిమ్‌లను ట్రైల్ బ్లేజర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేస్తున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని, జిల్లా ప్రతినిధి కార్తీక్ (మొబైల్: 7331119174)ను మాత్రమే నేరుగా సంప్రదించి అవసరమైన పత్రాలతో మీ సేవ కేంద్రం ద్వారా క్లెయిమ్ దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఎలాంటి కమిషన్ లేదా అదనపు సేవా రుసుము పేరుతో ఎవరికీ డబ్బులు చెల్లించవద్దని, కార్మిక నమోదు, సభ్యత్వ పునరుద్ధరణ, సంక్షేమ పథకాల దరఖాస్తులు, క్లెయిమ్‌ల కోసం నేరుగా మీ సేవ కేంద్రాలు లేదా కార్మిక శాఖ కార్యాలయాన్నే సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తపస్ పిలుపు చలో ఇందిరాపార్క్

-ఆగస్టు 1 న ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇందిరాపార్క్ హైదరాబాద్ లో తపస్ నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయండి.
-వీరమళ్ళ వెంకటరమణ రావు రాష్ట్ర అదనపు కార్యదర్శి వరంగల్ జోనల్ ఇన్ చార్జి




**అక్షర వేదం/ హనుమకొండ**
హైదరాబాదులో నిర్వహించే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం హన్మకొండ జిల్లా తపస్ అధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు డాక్టర్ మునికుంట్ల శ్రీనివాస్, బత్తిని వెంకటరమణ గౌడ్ పరమారాధ్యుల సుధాకర్ హనుమకొండ వరంగల్ ములుగు భూపాలపల్లి జనగాం జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు బత్తిని వీరస్వామి గౌడ్ ఉప్పుల సతీష్, వాంకుడు జ్యోతి ముల్కల తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రతాపగిరి శ్రీనివాస్ ఆకుల శేఖర్ పత్తి వెంకటరామిరెడ్డి జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం సతీష్ అంకం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఆర్సి అమలు, పెండింగ్ డి ఏ లను విడుదల చేయించు కావాలంటే -పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించుకోవాలన్నా,దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ - కుబేర్ లో పేరుకుపోయిన బిల్లుల కు సత్వరం నిధులు మంజూరు చేయించుకోవాలన్నా , పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లుల కు నిధుల మంజూరు, సిపిఎస్ రద్దు, కేజీబీవీ,మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం తోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యల పరిష్కారం కావలన్నా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం హైదరాబాద్ శాఖ నిర్వహించే మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు కస్తూరిబా సిబ్బంది, మోడల్ స్కూల్స్ రిటైర్డ్ ఉద్యోగులు సిపిఎస్ ఉద్యోగులు గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉద్యోగులు అందరూ పాల్గొని సమస్యల సాధనలో అందరూ భాగస్వాములు కావాల్సిందిగా కోరడమైనది.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఒక అమయాపు విద్యార్థి చెప్పిన హృదయ వికార దిగ్భ్రాంతికరమైన మాటలు

**"నిరసనలో ఇదే నా చివరి రోజు" అని ఒక నీట్ విద్యార్థిని అంటోంది**



**అక్షర వేదం /ఢిల్లీ జంతర్ మంతర్ :-జులై 24 .**
17 ఏళ్ల రుషి మెహ్రా - నేను ఇంటికి తిరిగి వెళ్ళిపోతున్నాను. నేను ఇక ఇది చేయలేను. నిజాయితీగా నిరసన చేస్తున్న ప్రతి విద్యార్థి చుట్టూ అక్షరాలా ఐదుగురుబిగూండాలు ఉన్నారు. మేము ఇంతకుముందు ఒక ఢిల్లీ పోలీస్ అధికారిని కలిశాం, ఆయనకు చాక్లెట్లు ఇచ్చాం, ఏదైనా సమస్య వస్తే తనను సంప్రదించవచ్చని ఆయన మాతో చెప్పారు. అందుకే మా అన్నయ్య, చెల్లి ఆ అధికారిని కాపాడుతున్నారు. నిన్న రాత్రి, ఆయన చేతిలో కర్ర కూడా లేదు. అందరినీ పక్కకు జరగమని మాత్రమే అడుగుతున్నారు.అకస్మాత్తుగా ఒక్కసారి అక్కడికి 10-15 మంది గూండాలు ఆయనపై దాడి చేసి, "నిన్ను కూడా రతన్ లాల్‌గా మారుస్తాం" అని అరిచారు. ఆ క్షణంలో నాకు అది అర్థం కాలేదు, కానీ మేము గూగుల్‌లో వెతికినప్పుడు, రతన్ లాల్ 2020లో జరిగిన ఒక అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్‌బిఅధికారి అని తెలిసింది. మేము దిగ్భ్రాంతికి గురయ్యాం. అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, ఈ నిరసనకు నాయకత్వం వహిస్తున్న వారికి కూడా ఈ విషయం తెలుసు, కానీ వారు ఏమీ చేయడం లేదు. నాకు ఒక కెరీర్ కావాలి, నేను ఎలాంటి చిక్కుల్లో పడదలుచుకోలేదు. నువ్వు విద్యార్థిని అయితే, ఈ నటన ఆపు. లేకపోతే, ఈ గూండాలతో పాటు నీ కెరీర్‌ను కూడా నాశనం చేసుకునే ప్రమాదం ఉంది." ఇంత ధైర్యంతో నిజస్వరూపాన్ని బయటపెట్టిన ఆమె క్షేమంగా ఇంటికి చేరుకుంటుందని ఆశిస్తున్నాను.

## బిజినెస్

# ఇన్ఫోసిస్ లాభం 7,769 కోట్లు

న్యూఢిల్లీ,
ఇన్ఫోసిస్ ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.7,769 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. కిందటేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 12.2 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14 శాతం ఎగబాకి రూ.48,211 కోట్లకు చేరుకున్నది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికిగాను ఆదాయంలో వృద్ధి 1.5 శాతం నుంచి 3 శాతం లోపు ఉండవచ్చునని తన గైడెన్స్‌లో పేర్కొంది. స్థూల ఆర్థిక పరిస్థితులు అనిశ్చితిగా ఉండటం వల్లనే ఈ ఏడాది ఆదాయంలో వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితంకానున్నదని కంపెనీ సీఈవో, ఎండీ సలీల్ పరేఖ్ తెలిపారు. ఉద్యోగుల పరిహారం పెంపు రెండు విడుతలగా అక్టోబర్, జనవరి నుంచి అమల్లోకి తీసుకురానున్నట్టు చెప్పారు. ఇన్ఫోసిస్‌లో కీలక




మార్పులు చోటుచేసుకున్నాయి. కంపెనీ సీఈవోగా ఆశీష్ కుమార్ దాస్ నియమితులయ్యారు. ఈ నియామకం వచ్చే ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నది.

## ఐదో రోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..

**సెన్సెక్స్ 331 పాయింట్లు పతనం**



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం వరుసగా ఐదోరోజు నష్టాల్లో ముగిసింది. మార్కెట్ నష్టాల్లో ముగియడం మదుపర్లకు ఆందోళన కలిగిస్తోంది. బీఎస్ఈ సెన్సెక్స్ 331 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 102 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ ఆటో, రియాల్టీ, ఫార్మా షేర్ల అమ్మకాల ఒత్తిడి కారణంగా మార్కెట్ నష్టాల బాటలో సాగింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, దీని కారణంగా ద్రవ్యోల్బణం పెరగుతుందనే భయం, చమురు ధరలు పెరగడం వంటివి మార్కెట్ వరుస నష్టాలకు కారణం.ఉదయం సెన్సెక్స్ 75,708.19 పాయింట్ల వద్ద నష్టాల్లోనే ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఒక దశలో 75,474.43 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 331.62 పాయింట్ల నష్టంతో 76,059.77 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 102.15 పాయింట్ల నష్టంతో 23,767.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ట్రెంట్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎల్ అండ్ టీ పవర్ గ్రిడ్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్ షేర్ ఒక శాతం పడిపోయింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర పెరుగుతోంది. శుక్రవారం బ్యారెల్ క్రూడాయిల్ ధర 97.68 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర 4059 డాలర్ల వద్ద కొనసాగింది. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ 96.57గా ఉంది.

## ఒకేసారి 10 మోడళ్లను ఆవిష్కరించిన హోండా

దేశీయ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని హోండా ఒకేసారి 10 కొత్త ద్విచక్ర వాహన మోడళ్లను ఆవిష్కరించింది. వీటిలో పూర్తిగా కొత్తగా అభివృద్ధి చేసిన ఏడు మోడళ్లు ఉండగా, మిగిలినవి అప్‌డేటెడ్ వెర్షన్లుగా కంపెనీ విడుదల చేసింది. భారత వినియోగదారుల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతికత, మెరుగైన పనితీరు, ఇంధన సామర్థ్యంతో ఈ మోడళ్లను రూపొందించినట్లు హోండా తెలిపింది. కొత్త మోడళ్లతో దేశీయ మార్కెట్లో తమ వాటాను మరింత విస్తరించాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది.




## శ్రేయస్ అయ్యర్ అరుదైన వరల్డ్ రికార్డు..

**-వరుసగా 8 టాస్‌లు గెలిచి సరికొత్త చరిత్ర**

టీమిండియా కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత వరుసగా ఎనిమిది టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో టాస్ గెలిచిన తొలి సారథిగా చరిత్ర సృష్టించాడు. ఈ రికార్డుతో ఇప్పటివరకు ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడమే కాకుండా, భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డును కూడా అధిగమించాడు. ఈ రికార్డు ఇప్పటి వరకు అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా ఏడు టాస్‌లు గెలిచిన బహామాస్ కెప్టెన్ గ్రెగొరీ టేలర్‌పై ఉంది. అదే విధంగా, 2010 నుంచి 2012 మధ్య టీమిండియాకు నాయకత్వం వహించిన ఎంఎస్ ధోనీ కూడా వరుసగా ఏడు టాస్‌లు గెలిచి భారత రికార్డు సృష్టించారు. ఇప్పుడు శ్రేయస్ అయ్యర్ వరుసగా ఎనిమిది టాస్‌లు గెలిచి ఇద్దరి రికార్డులను అధిగమిస్తూ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాడు.టాస్ విషయంలో అదృష్టం కలిసొచ్చినట్లే, మ్యాచ్ ఫలితంలో కూడా శ్రేయస్ అయ్యర్‌కు శుభారంభమే లభించింది. హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన తొలి టీ20లో



టాస్ గెలిచిన అయ్యర్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 125/7 పరుగులకే పరిమితమైంది. భారత యువ పేసర్ మయాంక్ యాదవ్ అద్భుత ప్రదర్శనతో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. తన వేగవంతమైన బౌలింగ్‌తో రెండు కీలక వికెట్లు పడగొట్టి 2/18 గణాంకాలు నమోదు చేశాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఇక 126 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఆరంభాన్ని అందించాడు. కేవలం 18 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి జింబాబ్వే బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ మ్యాచ్‌ను పూర్తిగా భారత్ వైపు తిప్పేసింది. వైభవ్ ఇచ్చిన బలమైన ఆరంభాన్ని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (28రి), ఇషాన్ కిషన్ (35) చక్కగా కొనసాగించారు. ఇద్దరూ బాధ్యతాయుతంగా ఆడి భారత్‌ను ఎలాంటి ఒత్తిడి లేకుండా విజయతీరాలకు చేర్చారు.

భారత్ కేవలం 13.2 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఒకవైపు వరల్డ్ రికార్డు, మరోవైపు కెప్టెన్‌గా తొలి విజయం సాధించిన శ్రేయస్ అయ్యర్‌కు ఈ మ్యాచ్ చిరస్మరణీయంగా మారింది. యువ ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో భారత జట్టు సిరీస్‌ను విజయంతో ప్రారంభించగా, మిగతా రెండు మ్యాచ్‌లపైనా అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్లో భారత్..
## నాకౌట్‌లో తలపడే జట్లు ఇవే..!

జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడలు 2026 క్రికెట్ నాకౌట్ బెర్తులు ఖరారయ్యాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ మెగా టోర్నీకోసం గురువారం డ్రా తీయగా భారత పురుషుల జట్టు నేరుగా నాకౌట్‌కు దూసుకెళ్లింది. టీమిండియాతో పాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సైతం క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. మహిళల విభాగంలోనూ భారత్ సహా నాలుగు జట్లు క్వార్టర్ ఫైనల్ ఆడనున్నాయి.ఆసియా క్రీడల క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్ వచ్చేసింది. జపాన్ వేదికగా జరుగనున్న ఈ మెగా ఈవెంట్ డ్రా తీయగా.. భారత పురుషుల, మహిళల జట్లు క్వార్టర్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో మిగిలిన వాటిని క్వార్టర్స్‌కు క్వాలిఫయింగ్ రౌండ్ కోసం ఆరు జట్లను రెండు గ్రూపులుగా విభజించారు.గ్రూప్ ఏలో అఫ్గనిస్థాన్, జపాన్, నేపల్ ఉండగా.. గ్రూప్ బీలో హాంకాంగ్ చైనా, మలేషియా, ఒమన్ జట్లు నిలిచాయి. మహిళల క్రికెట్ విభాగంలో అవసరం లేకుండానే ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయి. నేరుగా నాకౌట్ పోరు




నిర్వహించనుండగా టీమిండియాతో జపాన్ తలపడనుంది. ఈ మ్యాచ్ విజేత బంగ్లాదేశ్, చైనా మ్యాచ్ గెలుపొందిన జట్టను ఢీకొట్టనుంది.

**సెప్టెంబర్ 17 నుంచి..**

ఆసియా క్రీడల్లో క్రికెట మ్యాచ్‌లు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు జరుగనున్నాయి. పురుషుల జట్ల మ్యాచ్‌లు సెప్టెంబర్ 24వ తేదీన మొదలై అక్టోబర్ 1వ తేదీన పూర్తవుతాయి. కానీ, మహిళల జట్ల మ్యాచ్‌లు మాత్రం ఆరు రోజుల్లోనే ముగియనున్నాయి. సెప్టెంబర్ 17 నుంచి సెప్టెంబర్ 22 వరకూ మహిళల ఛాంపియన్ ఎవరో తేలియనుంది.

## స్పోర్ట్స్

## ఓటీటీలో వరల్డ్‌కప్ మేనియా..
## వారంలో కోటిన్నర వ్యూస్‌తో రికార్డు..!




ఫిఫా వరల్డ్‌కప్ ముగిసినా.. స్టార్ ఆటగాళ్ల ప్రదర్శనను, సంచలన విజయాలను, గోల్స్ రికార్డులను అభిమానులు గుర్తు చేసుకుంటూనే ఉన్నారు. ఈ మెగా టోర్నీని జీ5 చానెల్‌లో జోరుగా వీక్షించిన ఫ్యాన్స్.. ఓటీటీలో మాత్రం రెప్పవాల్చకుండా చూసేశారట. తాజాగా ఒర్మాక్స్ స్ట్రీమ్‌వ్యూ ర్యాంకింగ్స్‌లో ఈ విషయం బయటపడింది. ఫిఫా వరల్డ్‌కప్ పోటీలకు ఓటీటీలో అత్యధిక వ్యూస్ వచ్చాయని, ఏకంగా 1.5 కోట్లమంది సాకర్ పండుగను వీక్షించి మురిసిపోయారని ఈ ర్యాంకింగ్స్ పేర్కొంది.అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా వరల్డ్‌కప్‌ను భారతీయులు తెగ చూశారు. లియోనల్ మెస్సీ, కిలియన్ ఎంబాపే, క్రిస్టియానో రొనాల్డో.. వంటి స్టార్ ఆటగాళ్లు పోటీపడిన ఈ ఈవెంట్‌ను కళ్లార్పకుండా చూశారు. టీవీలో, ఓటీటీలో.. తమ సౌకర్యాన్ని బట్టి ఈ మెగా టోర్నీని వీక్షించారని ఒర్మాక్స్ స్ట్రీమ్‌వ్యూ ర్యాంకింగ్స్ తెలిపింది. జూలై 13-19 .. ఈ చివరి వారంలో ప్రపంచకప్ పోటీలకు సాధారణం కంటే 40 శాతం వీక్షణలు అధికంగా వచ్చాయట.అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకూ జరిగిన మ్యాచ్‌లను ఎంతో ఉత్సాహంగా అభిమానులు చూశారని ఒర్మాక్ స్ట్రీమ్‌వ్యూ ర్యాంకింగ్స్‌తో వెల్లడైంది. జూలై 1 నుంచి జూలై 19 మధ్య జీ5లో వరల్డ్‌కప్‌లను చూసేవారి సంఖ్య 79 శాతం పెరిగిందని ఈ ర్యాంకింగ్స్ ద్వారా స్పష్టమైంది. జూలై 13-19 మధ్య జియో హాట్‌స్టార్‌లో భారత్, ఇంగ్లండ్ మధ్య టీ20 సిరీస్‌ను 1.37 కోట్ల మంది చూశారు. ఇదే వారంలో ఇండియాస్ గాట్ టాలెంట్ సీజన్ 2కు 90 లక్షలకు పైగా వ్యూస్ వచ్చాయి. సాధారణంగా అన్ని ఆటల కంటే క్రికెట్‌కే అధిక ప్రాధాన్యమిచ్చే భారతీయులు.. ఫుట్‌బాల్‌ను ఈ రేంజ్‌లో ఆస్వాదించడం నిజంగా వండరే.లీగ్ దశనుంచి ఆద్యంతం సంచలనాలతో రంజుగా సాగిన ఫిఫా వరల్డ్‌కప్‌లో స్పెయిన్(రాజుఋఖఅఆ) విజేతగా నిలిచింది. జూలై19, ఆదివారం న్యూ జెర్సీ మైదానంలో జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను(ూతీస్త్రవత్అఋఖ) 0-1తో ఓడించిన యూరప్ జట్టు.. రెండోసారి ట్రోఫీని ముద్దాడింది.